
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :243 పేజీలు 8 వెల : 5 శనివారం 13 జూన్ 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489





2లో..

## రప్పా..రప్పా అంటే చూస్తూ
# ఊరుకునేది లేదు

రెడ్‌బుక్ తనపని తను చేసుకుంటూ పోతుంది

రాయలసీమను రాయల్ సీమగా మార్చాం

మనది గూగుల్ అయితే..వారిది గొడ్డలి

తిరుపతి సభలో మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు

## ప్రజలు అధికారంతో పాటు ..
# అతి పెద్ద బాధ్యత అప్పగించారు

ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశ

గ్రామాల అభివృద్ధితోనే దేశం బలపడుతుంది

సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావడం మేలు

సమిష్టి కృషితోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం

యువత ఆశయాలు, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి

రెండేళ్ల విజయోత్సవంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్


2లో..




2లో..

## స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన
# సాగిస్తున్నాం

- సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి
- ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం
- తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు
- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన కేంద్రం
- పోలవరం, అమరావతి,రైల్వేజోన్ తదితర ప్రాజెక్టులకు చేయూత
- జగన్ విధ్వంసంతో రాష్ట్రం అధోగతి పాలయ్యింది
- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమంపై తిరుపతి సభలో చంద్రబాబు

అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. రైతులు, గీత కార్మికులు, వడ్డెర్లు, చేనేతలు సహా అన్ని వర్గాలను ఆదుకున్నామని తెలిపారు. పి4 ప్రయోగంతో ఆర్థిక అసమానతలను తగ్గించామన్నారు. నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా..

ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం

2047 నాటికి భారత్ ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. మోదీ పాలనలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడించారు. పుట్టపర్తిలో ఐదో తరం ఫైటర్‌జెట్ తయారుకాబోతోందన్నారు. తిరుపతిలో బుల్లెట్ ఫ్యాక్టరీ వస్తోందని, రాయలసీమ ఇప్పుడు బంగారుసీమ కాబోతోందన్నారు.


2లో..

## రేవంత్ రెడ్డి నియంత పాలనకు
# రోజులు దగ్గర పడ్డాయి

ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం

కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం


2లో..

# సర్ ప్రక్రియ్ ..
## ఓ భూతం లాంటిది

చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## మీనాక్షి వ్యవహారంపై
# సిట్ వేయగలరా?


2లో..

ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి

రేవంత్‌కే ఫ్యూచర్ లేదు..ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ

మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్


2లో..

# మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

నామినేషన్ తిరస్కరణపై పిటిషన్ కొట్టివేత

ఎన్నికలయ్యాక హైకోర్టును ఆశ్రయించాలని సూచన

# హిట్లర్ ఆదర్శమని
# ఎవరైనా చెబుతారా


2లో..

ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు.

- శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ
- తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ భేటీ

మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు.





## రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి



కరీంనగర్: రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మూడు ఎకరాలకు, మూడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయినా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్న రైతు బీమా పథకం కూడా బంద్ అయింది. ఎల్ఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించక పోవడంతో ఆ పథకం నిలిచిపోయింది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు విక్రయానికి రైతులు పడిగాపులు కాశారు. సంచులు చెదలు పట్టినా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారు. రైతులు ఆ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకున్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా? రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్‌కు మనసు రావడం లేదు. ఆయనకు అధికారం మత్తెక్కింది. హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు.?

## సర్ ప్రక్రియ్ ..ఓ భూతం లాంటిది



ఖమ్మం: ఎస్ఐఆర్ సర్ అనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ది పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు.

## మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు.మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు.

# హిట్లర్ ఆదర్శమని ఎవరైనా చెబుతారా

న్యూఢిల్లీ:తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు..పోవచ్చున్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా?మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.



## మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

న్యూఢిల్లీ: రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతు న్నందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేస్తూ, మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుపై కీలక విచారణ జరిపింది. మీనాక్షి నటరాజన్ తరపున కోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ బలమైన వాదనలు వినిపించారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఒక ప్రైవేట్ ఫిర్యాదుకు సంబంధించిన అంశాన్ని కోర్టు ఇంకా పరిగణనలోకి కూడా తీసుకోలేదని సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వ్యవహారంలో కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఆయన వాదించారు. రిటర్నింగ్ అధికారి చట్ట విరుద్ధంగా, అత్యంత ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను తిరస్కరించారని కోర్టుకు విన్నవించారు. అయితే, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి లాంటి తీర్పులను ఉటంకించిన ధర్మాసనం, ఎన్నికల ప్రక్రియ మధ్యలో కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై ఇప్పుడు స్టే ఇవ్వలేమని, బాధితులు ఎన్నికల అనంతరం తగిన హైకోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో మీనాక్షి నటరాజన్‌కు ప్రస్తుతానికి న్యాయపరమైన ఉపశమనం లభించనట్లయింది.


## స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నాం





తిరుపతి: స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి.. ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసు, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కేంద్రమంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని చెప్పుకొచ్చారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ అంశాల్లో కేంద్ర సహకారం దక్కిందన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడా లేనివిధంగా ఏపీలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశామని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. రైతులు, గీత కార్మికులు, వ్వడెర్లు, చేనేతలు సహా అన్ని వర్గాలను ఆదుకున్నామని తెలిపారు. పి4 ప్రయోగంతో ఆర్థిక అసమానతలను తగ్గించామన్నారు. నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా.. రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే.. గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు.. రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి.. శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతాం. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా.. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం అన్నారు. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, ఢిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లిందని సీఎం అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని గెలిపిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ప్రజలను కోరామని తెలిపారు.

## రప్పా..రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు



తిరుపతి: కూటమి పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ నమ్మకం, సంక్షేమంపై తిరుపతి దామినీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించామని.. దేవుడితో పెట్టుకుంటే పరిస్థితి ఏంటో ఇవాళ అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ అని తెలిపారు. నాడు కరువు వస్తే జోలె పట్టుకుని సీమ ప్రజలను ఆదుకున్నారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. రాయలసీమను రాయల్‌సీమగా మార్చామని మంత్రి చెప్పారు. రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్ అని కొనియాడారు. గొడ్డలి పార్టీ అరాచక పాలన చూశామన్నారు. టీడీపీ జెండా లేకుండా చేస్తామని నాడు వైసీపీ నేతలు ప్రగల్భాలు పలికారని.. ఇవాళ ప్రజలే వైసీపీ జెండా పీకేసి టీమ్ 11 తీర్పు ఇచ్చారని సెటైర్ విసిరారు. వైసీపీ అరాచకాలు చూస్తూ ఊరుకోమని.. రెడ్‌బుక్ దాని పని అది చేసుకుంటూపోతుందని స్పష్టం చేశారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. మనది ఫైటర్‌జెట్.. వాళ్లది ఫ్యాక్షన్. మనది కియా.. వాళ్లది కిడ్నాప్. మనది క్రెడిబిలిటీ.. వాళ్లది క్రిమినాలిటీ' అంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. 'ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అన్న' అని పేర్కొన్నారు. తనకు సొంత అన్న లేని లోటును పవన్ అన్న తీర్చారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంతో పోలిస్తే పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. 'ఇప్పుడు ఏపీలో బూతులు లేవు, జేసీబీలు లేవు. అక్రమాలు, దౌర్జన్యాలు కనిపించడం లేదు. ప్రజలకు రెండేళ్లుగా స్వాతంత్ర్యం లభించింది' అని పేర్కొన్నారు. గతంలో తాను చేపట్టిన పాదయాత్రలో దేవుడితో పెట్టుకోవద్దు అని చెప్పానని, ఆ మాటలను పట్టించుకోకుండా వ్యవహరించిన వారి పరిస్థితి ఇప్పుడు అందరికీ కనిపిస్తోందని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్.. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. వైసీపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన లోకేష్.. 'టీడీపీ జెండా లేకుండా చేస్తామని చెప్పారు. కానీ ప్రజలే వారి జెండాను పీకేశారు' అని అన్నారు. ప్రస్తుతం కొందరు 'రప్పారప్పా' అంటూ హెచ్చరికలు చేస్తున్నారని.. అయితే తాము చూస్తూ కూర్చోమన్నారు. రెడ్ బుక్ తన పని తాను చేసుకుంటూ పోతుందని హెచ్చరించారు.
అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి మధ్య తేడాను వివరిస్తూ నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
'జగన్ అంటే జెన్–జీ కాదు, జగన్ అంటే గొడ్డలి' అంటూ ఎద్దేవా చేశారు. జగన్‌కు క్రెడిట్ తీసుకునే అలవాటు ఉందని ఆరోపించిన లోకేష్.. 'రానున్న రోజుల్లో స్వాతంత్ర్యాన్ని కూడా మా తాత తెచ్చాడని జగన్ చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు' అని వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చే ప్రతి రూ.100 పెట్టుబడుల్లో రూ.25 ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజలు అధికారంతో పాటు .. అతి పెద్ద బాధ్యత అప్పగించారు

తిరుపతి: ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్.. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు గ్రామ పంచాయతీల స్థాయిలోనే జరగాలని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు మండల, జిల్లా లేదా ఎమ్మెల్యే స్థాయికి వెళ్లకుండా స్థానికంగానే పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రతి చిన్న సమస్య కూడా ఎమ్మెల్యేల వద్దకు వెళ్తోందని, రాష్ట్రంలో ఉన్న వందలాది స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను బలహీనపరిచి, మొత్తం వ్యవస్థను ఎమ్మెల్యేల చుట్టూ కేంద్రీకరించడం సరికాదన్నారు. వ్యవస్థలు బలహీనపడితే కులాలు, ప్రాంతీయ భావాలు బలపడతాయని హెచ్చరించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమిష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు. అధికారం పంచుకోవడం కోసం కాకుండా బాధ్యతను పంచుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగానే గ్రామ స్వరాజ్యం, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ కేవలం 21 సీట్లకే పరిమితమైందంటూ విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ రోజు తాము చేసిన రాజకీయ త్యాగమే కూటమి విజయానికి పునాది అయిందని అన్నారు. తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలంటే కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయాధికారం, బాధ్యతలు
పూర్తిస్థాయిలో చేరాయా అనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి, జాతీయ పండుగలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని అధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితిని 'బ్రోకెన్ గవర్నెన్స్'గా అభివర్ణించారు. గ్రామాల్లో రోడ్లు ఎక్కడ వేయాలి? ఎవరికీ ఇళ్లు అవసరం వంటి నిర్ణయాలు కార్యాలయాల్లో కాకుండా ప్రజల మధ్య
గ్రామసభల్లో తీసుకోవాలని పవన్ పేర్కొన్నారు. గ్రామసభలు బలపడితే సర్పంచ్‌లు బలపడతారని, అప్పుడు ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల కంటే యువత భవిష్యత్తు, పరిశ్రమలు, అభివృద్ధి వంటి పెద్ద అంశాలపై దృష్టి సారించగలరని అన్నారు. ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలే అతిపెద్ద విశ్వవిద్యాలయాలని పేర్కొన్న ఆయన, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజకీయ ప్రస్థానం కూడా గ్రామస్థాయి నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



## జిల్లాలో ఘనంగా "మెగా యోగా ఈవెంట్" -- గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా ప్రత్యేక కార్యక్రమం

**అల్లూరి జిల్లా పాడేరు, జూన్ : 11 (ఉదయం ప్రతినిధి )**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా అల్లూరి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈరోజు అనగా గురువారం ఉదయం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో "మెగా యోగా ఈవెంట్" అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ నెల 7వ తేది నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న "యోగా మాసోత్సవాల" లో భాగంగా, జిల్లా కలెక్టర్ నిషాంతి. టి ఆదేశాలు మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ ఏడాది యోగా దినోత్సవాల ముఖ్య ఇతివృత్తం "గిరిజన సమాజం" కావడంతో, జిల్లాలోని గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ప్రజాల భాగస్వామ్యంతో ఈ మెగా యోగా వేడుకలో జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలు, అధికారులు తరలివచ్చారు.

ప్రజాప్రతినిధులు ఏఎస్ఆర్ జిల్లా ఉన్నతాధికారులు,
గిరిజన ప్రాంత విద్యార్థులు, యువత,
వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ సిబ్బంది,
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది,
డీఆర్డీఏ స్వయం సహాయక సంఘాల మహిళలు,
ఉపాధి హామీ పథకం కూలీలు, గిరిజన కాఫీ రైతు సోదరులు,
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గిరిజన సాంస్కృతిక బృందాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర 2026"తోనే ఆరోగ్యవంతమైన సమాజం. జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

యోగా కేవలం వ్యాయామం కాదు,శరీరం, మనసుల సమతుల్యతవిద్యార్థులు యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి.ప్రతి ఇంటికి యోగాను చేర్చడమే లక్ష్యంగా

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్థానికంగా నిర్వహించిన "యోగాంధ్ర 2026" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, ప్రజలందరికీ ఆమె నమస్కారాలు తెలియజేస్తూ, సాదర స్వాగతం పలికారు. యోగా అనేది – ఒక కళ, సైన్స్ యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది మనసును, శరీరాన్ని అనుసంధానిస్తూ వాటి మధ్య అద్భుతమైన సమతుల్యతను తీసుకువస్తుందని కలెక్టర్ వివరించారు. యోగా అనేది విజ్ఞాన శాస్త్రం అని కొనియాడారు.

ప్రపంచవ్యాప్త గుర్తింపు, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు యోగా సాధన ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందుతున్నారని, రోజురోజుకూ యోగా పట్ల ఆదరణ మరియు సాధన పెరుగుతోందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. "యోగాంధ్ర 2026" రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర 2026" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి యోగాను చేర్చడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ఈ సంకల్పం వెనుక ఉన్న అసలు ఉద్దేశమన్నారు.

విద్యార్థులు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా కోసం కేటాయించడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని, చదువులో మంచి ఇంప్రూవ్‌మెంట్ కనిపిస్తుందని, అలాగే ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె హితవు పలికారు.

ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, "యోగాంధ్ర" లక్ష్య సాధన కోసం అందరూ కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

## అట్లూరు మండలంలో జరిగిన ఓటర్ల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న ఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం,అట్లూరు మండలం, వేములూరు గ్రామంలో నిర్వహించిన శుక్రవారం ఓటర్ల అవగాహన కార్యక్రమంలో లిఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ ః బద్వేలు నియోజకవర్గ నాయకులు శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ జాబితాలో పేర్ల సవరణ, చిరునామా మార్పులు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఓటర్ల హక్కులను పరిరక్షించడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకమని పేర్కొంటూ, మ్యాపింగ్ మరియు ఓటర్ జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. మండలంలో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్,చెరుకూరి రవి కుమార్,పోతిరెడ్డి రెడ్డయ్య ,కాలవపల్లె వీరారెడ్డి,అట్లూరు మండల ః స్థానిక నాయకులు, బి ఎల్ ఎ లు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు.. ప్రజా విశ్వాసానికి తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వానికి ఎమ్మిగనూరులో ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు పట్టణంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి నిరసనగా "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు -- ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు", "ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన చంద్రబాబు డౌన్ డౌన్", "మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ", "నిత్యావసర ధరలు పెంచిన ప్రభుత్వం డౌన్ డౌన్", "ప్రశ్నిస్తానన్న పవన్ ఎక్కడ?", "ఇంటింటికి బాండ్లు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం సిగ్గుపడాలి", "ఇసుకాసురుడు చంద్రబాబు", "కళ్యాణలక్ష్మి -- షాదీ తోఫా ఎక్కడ?", "నిరుద్యోగ భృతి ఎక్కడ?", "ఇంటింటికో ఉద్యోగం ఏమైంది?", "ప్రతి మహిళకు రూ.15 వేల హామీ ఏమైంది?", "రైతులకు గిట్టుబాటు ధరలు ఎక్కడ?" అంటూ నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. అనంతరం జరిగిన సభలో ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో "బాబు షూరిటీ -- భవిష్యత్తుకు గ్యారెంటీ" పేరుతో ఇంటింటికీ బాండ్లు పంచి, సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రతి వర్గాన్నీ మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. నిత్యావసర వస్తువులు, విద్యుత్, ఇంధన ధరలను అమాంతం పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని, ప్రతి కుటుంబంపై తీవ్ర ఆర్థిక భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎరువుల ధరలు పెంచి, కనీస గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. జూన్ నెల వచ్చినా ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసి పెట్టుబడి సాయం అందించాల్సిన ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, బూట్లు అందించలేని దుస్థితి నెలకొందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తిగా విఫలము అయ్యారు అని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఒక్క సంక్షేమ పథకం ఆపకుండా ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి సంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, గంజాయి, మద్యం విచ్చలవిడిగా అందుబాటులోకి రావడంతో యువత తప్పుదోవ పడుతోందని, చట్టవ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, నిరుద్యోగులను నిరాశలోకి నెట్టారని, అక్రమ ఇసుక దందా, అక్రమ మద్యం, బెల్టు షాపులు రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ అండదండలతో సాగుతున్నాయని ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల కుటుంబాలకు కూడా లబ్ధి చేకూరిందని పేర్కొంటూ, వారికి చిత్తశుద్ధి ఉంటే నిజం ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. గత వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని, చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఎర్రకోట రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన ర్యాలీని విజయవంతం చేశారు.

## అట్లూరు మండలంలో జరిగిన ఓటర్ల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న ఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం,అట్లూరు మండలం, వేములూరు గ్రామంలో నిర్వహించిన శుక్రవారం ఓటర్ల అవగాహన కార్యక్రమంలో లిఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ ః బద్వేలు నియోజకవర్గ నాయకులు శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ జాబితాలో పేర్ల సవరణ, చిరునామా మార్పులు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఓటర్ల హక్కులను పరిరక్షించడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకమని పేర్కొంటూ, మ్యాపింగ్ మరియు ఓటర్ జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. మండలంలో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్,చెరుకూరి రవి కుమార్,పోతిరెడ్డి రెడ్డయ్య ,కాలవపల్లె వీరారెడ్డి,అట్లూరు మండల ః స్థానిక నాయకులు, బి ఎల్ ఎ లు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం ఆశతో వేదికకు పోటెత్తిన జనం

### ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ సిరి,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





ఒక్క నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన తుగ్గలి నందు సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సమస్యల పరిష్కారం ఆశతో అర్జీలతో జనం పోటెత్తారు. మండల కేంద్రమైన తుగ్గలి సాధన విద్యానికేతన్ నందు శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు పత్తికొండ ఆర్డిఓ ఓబులేష్, తుగ్గలి తహసిల్దార్ రవి,తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిరి,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ లు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్యంగా రీ సర్వే భూముల సమస్యలు,చుక్కల భూముల సమస్యలు అధికంగా వచ్చాయి. ఎన్నిసార్లు అర్జీలను సమర్పించుకున్న రెవెన్యూ అధికారులు భూ సమస్యలను పరిష్కరించడం లేదని ప్రజలు కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన తుగ్గలి నందు తన సొంత పట్టా భూములో స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతుంటే ప్రజలు అడ్డుకుంటున్నారని,స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని వారు అర్జీలు సమర్పించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బీసీ కాలనీ నుండి పట్టా భూమిలో డ్రైనేజీ నీరు ప్రవహిస్తుందని,ఆ డ్రైనేజీ నీటికి ప్రత్యేక కాలువను ఏర్పాటు చేసి పట్టా భూమిని పరిరక్షించాలని రైతులకు కలెక్టర్ అర్జీను అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ డ్రైనేజీ నీటి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా హంద్రీనీవా నీటి ద్వారా చెరువులో నింపే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని,జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నందు భూముల అందజేసిన స్థానికులకు 70 శాతం మేర ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పెండేకల్ ఆర్.ఎస్ నందు అద్దె భవనంలో బాలుర వసతి గృహం ఉందని,బాలుర వాసవి గృహానికి సొంత భవనం నిర్మించాలని పలువురు కలెక్టర్ కు అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య,డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్,ఎంఈఓ 1 ప్రవీణ,మెడికల్ ఆఫీసర్ కిరణ్,ఏవో సురేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్,ఎంఈఓ 2 రమా వెంకటేశ్వర్లు గౌడ్,ఏపిఎం రాధాకృష్ణ,ఏపీఓ రామకృష్ణ,మండల సర్వేయర్ సుధాకర్,రీసర్వే డిటి మధుమతి, రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై నరేష్,జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున,మద్దికేర ఎస్సై హరిత, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,పిడిఓ లు,వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా జడ్పీ నిధులు స్వాహా!

**తిమ్మనదొడ్డిలో తాగునీటి పనుల పేరుతో భారీ కుంభకోణం?పనులు లేకుండా రూ.5 లక్షల బిల్లులు డ్రా.. అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కు? పాత పైప్‌లైన్‌నే కొత్తదిగా చూపించి ప్రజాధనానికి గండిబిల్లుల్లో 10 హెచ్‌పీ మోటార్.. క్షేత్రస్థాయిలో మాత్రం జాడ లేదుఉప్పునీటితో ప్రజలు అల్లాడుతుంటే కాగితాల్లో అభివృద్ధి!**

**ఉదయం న్యూస్, సి.బెళగల్, జూన్ 12:**



ప్రభుత్వ నిధులు గ్రామాల అభివృద్ధికి వెళు న్నాయా..? లేక కొందరి జేబులు నింపడానికే పరిమితమవుతున్నాయా..? కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం తిమ్మనదొడ్డి గ్రామంలో వెలుగులోకి వచ్చిన తాగునీటి పనుల వ్యవహారం చూస్తే ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన పథకం అవినీతి ఆరోపణల ఊబిలో కూరుకుపోవడం ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

గ్రామంలో ఎలాంటి పనులు జరగకపోయినా, రీప్లేస్‌మెంట్ పనులు చేసినట్లు రికార్డులు సృష్టించి సుమారు రూ.5 లక్షల వరకు జడ్పీ నిధులను డ్రా చేశారన్న ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు పని కూడా జరగకుండానే లక్షల రూపాయల బిల్లులు ఎలా మంజూరయ్యాయన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

గ్రామస్తుల కథనం ప్రకారం 2009లో వరదల అనంతరం ఆర్‌డీటీ సంస్థ గ్రామాన్ని దత్తత తీసుకుని ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు తాగునీటి పైప్‌లైన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఇప్పటికీ అదే పైప్‌లైన్ ద్వారా గ్రామానికి నీటి సరఫరా జరుగుతోంది. కానీ 2022-23లో ఆ పైప్‌లైన్‌ను రీప్లేస్ చేసినట్లు చూపిస్తూ కొత్త పనులు చేపట్టినట్లు కాగితాల్లో నమోదు చేసి బిల్లులు మంజూరు చేసుకున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

గ్రామంలో ఎక్కడా కొత్త పైప్‌లైన్ వేసిన ఆనవాళ్లు కనిపించడం లేదు. రోడ్లు తవ్వలేదు.. గుంతలు తీయలేదు.. పైపులు మార్చలేదు.. కార్మికులు పని చేసిన దాఖలాలు లేవు. కానీ ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం పనులు పూర్తయ్యాయి.. బిల్లులు కూడా చెల్లింపయ్యాయి. దీంతో అసలు పనులు ఎక్కడ జరిగాయి..? ఎవరు చేశారు..? అనే ప్రశ్నలు గ్రామస్తులు లేవనెత్తుతున్నారు.

"మా గ్రామంలో ఒక్కరోజు కూడా పైప్‌లైన్ పనులు జరగలేదు. కాంట్రాక్టర్ ఎవరనేది కూడా మాకు తెలియదు. పనులు చేయకుండానే బిల్లులు తీసుకోవడం అంటే ప్రజాధనాన్ని దోచుకోవడమే" అని గ్రామస్తులు మండిపడుతున్నారు.

అధికారులు చూడలేదా... లేక చూడనట్లు నటించారా?

సాధారణంగా ఏ పని జరిగినా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులు పూర్తయ్యాయని ధృవీకరించిన తర్వాతే బిల్లులు మంజూరు కావాలి. కానీ తిమ్మనదొడ్డి వ్యవహారంలో మాత్రం పనులు కనిపించకపోయినా బిల్లులు విడుదల కావడం పలు అనుమానాలకు తావిస్తోంది.

పనులు జరగకపోతే మెజర్‌మెంట్ బుక్‌లో ఎంట్రీలు ఎలా వచ్చాయి? బిల్లులు ఎవరు ఆమోదించారు? పనులు పూర్తయ్యాయని ఎవరు ధృవీకరించారు? ప్రజాధనం విడుదల సమయంలో అధికారులు ఏమి పరిశీలించారు? అనే ప్రశ్నలు ఇప్పుడు గ్రామ ప్రజల నుంచే కాకుండా ప్రజాప్రతినిధుల నుంచీ వినిపిస్తున్నాయి.

బిల్లుల్లో 10 హెచ్‌పీ మోటార్... నేలమీద మాత్రం లేదు!

ఈ వ్యవహారంలో మరో సంచలన విషయం బయటపడింది. గ్రామానికి తాగునీరు సరఫరా చేయడానికి 10 హెచ్‌పీ విద్యుత్ మోటార్ ఏర్పాటు చేసినట్లు బిల్లులు మంజూరు అయ్యాయని సమాచారం. అయితే ప్రస్తుతం తుంగభద్ర నది ఒడ్డున అలాంటి మోటార్ కనిపించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు.

స్థానికుల ఆరోపణల ప్రకారం బిల్లుల కోసం పక్క గ్రామానికి చెందిన ఒక సర్పంచ్‌కు సంబంధించిన 10 హెచ్‌పీ మోటార్‌ను తాత్కాలికంగా అక్కడ అమర్చి ఫోటోలు తీసి, రికార్డులు సృష్టించి, బిల్లులు మంజూరైన తర్వాత తిరిగి తీసుకెళ్లారని ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలు నిజమైతే ఇది సాధారణ అవినీతి కాకుండా ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని మోసం చేసిన తీవ్రమైన వ్యవహారంగా భావించాల్సి ఉంటుంది.

ఉప్పునీటితో ప్రజల కష్టాలు

లక్షల రూపాయల బిల్లులు డ్రా అయినట్లు రికార్డులు చెబుతున్నప్పటికీ గ్రామ ప్రజలు మాత్రం ఇప్పటికీ ఉప్పునీటితోనే జీవనం సాగిస్తున్నారు. తాగడానికి, వంట చేసుకోవడానికి, రోజువారీ అవసరాలకు కూడా పనికిరాని నీటిని వాడాల్సిన దుస్థితి నెలకొంది. మహిళలు, వృద్ధులు, చిన్నారులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, అధికారులు మాత్రం అభివృద్ధి పూర్తయిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

అవినీతిపై ఏసీబీ విచారణ జరపాలి

ప్రజల కోసం కేటాయించిన నిధులు నిజంగా ప్రజలకే ఉపయోగపడ్డాయా..? లేక కొందరి అక్రమ సంపాదనకు మార్గంగా మారాయా..? అన్న విషయాన్ని ప్రభుత్వం తేల్చాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్, ఏసీబీ లేదా జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులతో సమగ్ర విచారణ జరిపి, పనులు జరగకుండానే బిల్లులు డ్రా చేసిన వారెవ్వరైనా సరే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తిమ్మనదొడ్డిలో తాగునీటి పనుల పేరుతో వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారం గ్రామీణాభివృద్ధి పనుల్లో జరుగుతున్న అక్రమాలకు అద్దం పడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాధనానికి కాపలాదారులుగా ఉండాల్సినవారే దోపిడీదారులుగా మారితే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

మెయిన్ హెడ్‌లైన్:

"పనులు శూన్యం... బిల్లులు పూర్ణం! తిమ్మనదొడ్డిలో తాగునీటి పనుల పేరుతో రూ.5 లక్షల స్వాహా?"

సబ్ హెడ్:

"10 హెచ్‌పీ మోటార్ బిల్లుల్లోనే మిగిలిందా?.. అధికారులు-కాంట్రాక్టర్ల కుమ్మక్కుపై గ్రామస్తుల తీవ్ర ఆరోపణలు"

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## శాతవాహన అర్ధ శాస్త్ర విభాగంలో పి. శ్రీనివాస్ కి పరిశోదక పట్టా

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్ , జూన్ 12 :**



కరీంనగర్ స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయంలోని విశ్వవిద్యాలయ కళలు, సామాజికశాస్ర కళాశాల లోని అర్థ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీ నిపరిశోధక విద్యార్థి పి. శ్రీనివాస్ కి అందజేశారు. తన పరిశోధన గ్రంథం "సొసైయో ఎకనామిక్ కండిషన్స్ అఫ్ అగ్రికల్చరల్ లబోరర్స్ అఫ్ పెద్దపల్లి డిస్ట్రిక్ట్" పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సామాజిక - ఆర్థిక పరిస్థితులు "అనే అంశం తీసుకొని అర్ధ శాస్త్ర బి ఓ ఎస్ ఆచార్య వరప్రసాద్ పర్యవేక్షణలో పరిశోదన చేసి బహిరంగ మౌఖిక పరీక్షలో నిరూపించించిన గ్రందానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టా) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి సహకరించిన అర్ధ శాస్త్ర విభాగాధిపతి డా. కే. శ్రీవాణికి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ కి రిజిస్ట్రార్ సతీష్ కుమార్ కి, అధ్యాపకులకు పరిశోధక విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, జూన్ 12:-**

నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కార్యక్రమం ద్వారా ప్రతి శుక్రవారం నిర్వహించే ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గం మొదటి పర్యటన కు సంబంధించి తుగ్గలి మండలం సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించడం, రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా 'నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి" కార్యక్రమాలను నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ శాతం సమస్యలు రెవెన్యూ సమస్యలే ఉంటున్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. అప్పటికప్పుడు పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఒకవేళ వీలు కాకపోతే, ఆ సమస్య ఎప్పటికి పూర్తవుతుందో స్పష్టంగా తెలియజేస్తామన్నారు.. ఏ ఏ సమస్యలు పరిష్కరించబడ్డాయి, ఏవి పురోగతి లో ఉన్నాయనే వివరాలను కూడా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీదారులు తమ దరఖాస్తు స్థితి, తీసుకున్న చర్యలను సులభంగా తెలుసుకునే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు..రోడ్లు, కాలువలు, పెన్షన్, తదితర సమస్యల పై ప్రజలు అర్జీలు ఇస్తున్నారని, వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించి, ఆయా శాఖల అధికారులకు అందచేస్తూ, అర్జీలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు..

## తుగ్గలిలో మార్కాపురం రైలు నిలుపుదల కొరకు చొరవ చూపండి

**జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేసిన నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నూతనంగా ప్రారంభించిన గుంతకల్ -- మార్కాపురం (57407) రైలును మరియు మార్కాపురం -- గుంతకల్ (57408) రైలును నిలపాలని పత్తికొండ నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి శుక్రవారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.చుట్టుపక్కల చాలా గ్రామాల నుండి ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్కు వచ్చి ప్రయాణాలను కొనసాగిస్తారని,తుగ్గలి నందు నూతనంగా ప్రారంభించిన మార్కాపురం ట్రైన్లను నిలపడం ద్వారా ప్రజలకు ప్రయాణ సౌకర్యంతో పాటు రైల్వేకు మంచి ఆదాయం వస్తుందని ఆయన కలెక్టర్ కు వివరించారు.ఈ ట్రైన్ ను తుగ్గలి లో నిలపడం ద్వారా ఉద్యోగులకు,విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమవుతుందని ఆయన కలెక్టర్కు వివరించారు.అదేవిధంగా మండల కేంద్రమైన తుగ్గలి నందు మంత్రాలయం--బెంగళూరు ప్రధాన రహదారిపై రైల్వే బ్రిడ్జిలో నీరు నిలవడం ద్వారా రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలియజేసినట్లు బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏతో వికాసం -- గొడ్డలి పార్టీతో విధ్వంసం

**ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధికి కొత్త నిర్వచనం... మంత్రి నారా లోకేష్**



కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక దామినేడు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్, కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు మరియు ప్రజలకు హృదయపూర్వక అభివాదాలు తెలియజేశారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రశాంతత నెలకొందని, గతంలో ఉన్నట్లుగా దాడులు, హత్యలు, రాజకీయ వేధింపులు, అసభ్య రాజకీయ సంస్కృతి ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా చంద్రగిరి గడ్డపై తాను చేసిన హెచ్చరికను గుర్తుచేస్తూ, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించానని, దేవుడితో పెట్టుకున్నవారి పరిస్థితి ఏమైందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.స్వర్గీయ నందమూరి తారకరామారావు రాయలసీమ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, తెలుగు గంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం, నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలు ప్రారంభించారని కొనియాడారు.ప్రస్తుత రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు గారిని విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్, బౌలర్లు మారినా బ్యాట్స్మన్ ఒకరే అన్నట్లుగా అభివృద్ధి రాజకీయాల్లో చంద్రబాబు గారికి ప్రత్యామ్నాయం లేదన్నారు. బిందు సేద్యం, హంద్రీ-నీవా, సుజల స్రవంతి వంటి కార్యక్రమాల ద్వారా రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపించారని, ఇప్పుడు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో "మిషన్ రాయలసీమ" ప్రారంభించబోతున్నారని తెలిపారు.2019-2024 మధ్య రాష్ట్రంలో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, అమర్నాథ్ గౌడ్, డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, మిస్బా కుటుంబం వంటి సంఘటనలను ఉదాహరణగా పేర్కొంటూ, గత ప్రభుత్వ పాలనలో జరిగిన అన్యాయాలను ప్రజలు మరవలేదన్నారు. "వై నాట్ 175" అన్నవారికి ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేస్తూ తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు.ప్రస్తుతం కొందరు "రప రప" అంటూ హెచ్చరికలు చేస్తున్నారని, చట్టవ్యతిరేక చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల్లో వెనుకడుగు వేయలేదన్నారు.వృద్ధులకు రూ.4,000 పెన్షన్, వికలాంగులకు రూ.6,000, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పెన్షన్ అందిస్తున్నామని చెప్పారు. మూసివేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, డీఎస్సీ ద్వారా 16,000 పైగా ఉపాధ్యాయ పోస్టులు, 6,000 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని, త్వరలో మరో 10,000 ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు.

## ఏపీలో పాఠశాలల పునఃప్రారంభం.. నేటి నుంచి తరగతులు షురూ

**ఉదయం న్యూస్**



ఏపీలో వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు నేటి నుంచి పునఃప్రారంభం కానున్నాయి. విద్యా సంవత్సరం మొదటి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే, మధ్యాహ్న భోజన పథకాన్ని యథావిధిగా అమలు చేయనున్నారు. విద్యార్థుల హాజరును పెంచడంపై దృష్టి సారించాలని, ఉపాధ్యాయులందరూ సకాలంలో విధులకు హాజరు కావాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# "నీట్ "పరీక్ష ను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జూన్ 21 ఆదివారం రోజున నీట్ పరీక్ష**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

కర్నూలు ,జూన్ 12 :- ఈ నెల 21వ తారీకున " నీట్ " పరీక్ష ప్రశాంత వాతావరణంలో ఎటువంటి లోపాలు లేకుండా కట్టు దిట్టంగా జరిపించాలని సమావేశంలో అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీట్ పరీక్ష ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే నెల లో నీట్ పరీక్ష నిర్వహించిన విధంగానే కట్టుదిట్టంగా జూన్ 21న పరీక్ష యధాతథంగా ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు కూడా 16 పరీక్ష కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడుతుంది అని గతంలో ఉన్న ఒక కేంద్రం తొలగించి మరొక కేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్ష వ్రాసే విద్యార్థులకు పరీక్ష హాల్ మంచి వాతావరణం తో పరిశుభ్రమైన గాలి , వెలుతురు తో ఉండాలని, శుభ్రమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు జరుగుతుందని , విద్యార్థులు అందరూ బయోమెట్రిక్ అటెండెన్స్ వేయించుకొని మరియు అన్ని తనిఖీలు చేయించుకుని మధ్యాహ్నం 1:30 గంటల లోగా పరీక్ష హాలు లోకి చేరుకోవాలని , పరీక్ష హాలులోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు , ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకొని రాకూడదని వాటిని బయటనే పెట్టి రావాలని తెలిపారు. నీట్ పరీక్ష రోజు కరెంటు సరఫరా నిరంతరాయంగా కొనసాగాలని అందుకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని ట్రాన్స్కో ఈ ఈ విజయ భాస్కర్ ను ఆదేశించారు.ఒక ఏఎన్ఎం తో ఓ ఆర్ ఎస్ , పెయిన్ కిల్లర్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్ మొదలగు మందులతో ప్రతి సెంటర్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అవసరం మేరకు అంబులెన్స్ లు అందుబాటులో ఉంచుకోవాలని , నడవలేని అన్యదా సమర్థులైన విద్యార్థులకు వీల్ చైర్స్ సౌకర్యం అవసరం మేరకు కల్పించాలని , సంబంధిత డాక్టర్ల ఫోన్ నెంబర్లు సూపరింటెండెంట్లకు తెలియజేయాలని డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ భాస్కర్ ను ఆదేశించారు. వర్షాకాలం కావున పరీక్షా కేంద్రం బయట టెంపరరీ వాటర్ ప్రూఫ్ టెంట్లు కూడా ఏర్పాటు చేసుకోవాలని కోఆర్డినేటర్ పాయల్ ప్రియదర్శిని ఆదేశించారు.4,928 మంది విద్యార్థులు 16 కేంద్రాలలో పరీక్ష రాస్తూ ఉన్నందున వారి అవసరం మేరకు అన్ని పరీక్షా కేంద్రాలకు ఉదయం 11-30 గంటల నుండి కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ నుండి " నీట్ పరీక్ష స్పెషల్ " బస్సు గా పేరు పెట్టి బస్సులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ సుధారాణి ని ఆదేశించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్పి విక్రాంతి పాటిల్ మాట్లాడుతూ...నీట్ పరీక్ష రోజున కర్నూలు పట్టణంలో ఎక్కడ ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చేస్తామని , 16 కేంద్రాలలో పరీక్ష నిర్వహణకు కావలసిన బందోబస్తు , క్వశ్చన్ పేపర్ల తరలింపుకు కూడా ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీ చేయు దగ్గర మరియు పరీక్ష హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరారు.ఈ సమావేశానికి నీట్ పరీక్ష కోఆర్డినేటర్ లు పాయల్ ప్రియదర్శిని (ప్రిన్సిపాల్ కె.వి ) ,డాక్టర్ కే సత్యబాబు (ప్రొఫెసర్ ట్రిపుల్ ఐటి డిఎం ) ,డెప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ భాస్కర్ , డి సి లేబర్ వెంకటేశ్వర్లు , కర్నూలు రూరల్ తాహసిల్దార్ రమేష్, అర్బన్ తాహసిల్దార్ రవి మరియు చీఫ్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు మరియు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంను వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గంగుల అభిమానులతో కలిసి స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రారెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, చాగలమర్రి మాజీ సర్పంచ్ షేక్ బాబూలాల్, మాజీ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కలసి ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## రాయలసీమకు వరంగా మారనున్న హంద్రీనీవా సుజల స్రవంతి నం.1

**కర్నూలు ప్యాకేజీ-1 పనులు 72%, ప్యాకేజీ-2 పనులు 56% పూర్తి.**

**సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.రాజన్ బాబు.**

**కర్నూలు: ఉదయం న్యూస్:**





రాయలసీమకు వరంగా మారనున్నదని హంద్రీనీవా సుజల స్రవంతి నం.1 రాయలసీమకు వరంగల్ మారనున్నదని హెచ్.ఎన్.ఎస్.ఎస్ 1,2 సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.రాజన్ బాబు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 06.08.2024 తర్వాత హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు,అనంతపురం, కడప,చిత్తూరు జిల్లాల్లో 6.025 లక్షల ఎకరాలకు సాగునీరు మరియు 33 లక్షల జనాభాకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని హెచ్.ఎన్.ఎస్.ఎస్ 1,2 సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.రాజన్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీశైలం జలాశయం నుండి 40 టి.ఎం.సిల వరద జలాలను ఎత్తిపోసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచుతున్నామని చెప్పారు.ఈ విస్తరణ పనులను రెండు ప్యాకేజీలుగా చేపట్టడం జరిగిందని వివరించారు.



**ప్యాకేజీ నెం.1 వివరాలు:**

కి.మీ (-)1.482 నుండి కి.మీ 88.000 వరకు చేపట్టిన ఈ పనులకు మొత్తం అంచనా వ్యయం రూ. 201.9 కోట్లు. ఇందులో ఇప్పటివరకు రూ. 146.17 కోట్ల విలువైన పనులు అంటే 72% పనులు పూర్తయ్యాయని హెచ్.ఎన్.ఎస్.ఎస్ 1,2 సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.రాజన్ బాబు తెలియజేశారు.

**ప్యాకేజీ నెం.2 వివరాలు:**

కి.మీ 88.000 నుండి కి.మీ 134.000 వరకు చేపట్టిన ఈ పనులకు మొత్తం అంచనా వ్యయం రూ. 125.22 కోట్లు. ఇందులో ఇప్పటివరకు రూ. 70.42 కోట్ల విలువైన పనులు అంటే 56% పనులు పూర్తయ్యాయని హెచ్.ఎన్.ఎస్.ఎస్ 1,2 సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.రాజన్ బాబు తెలిపారు.నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఫేజ్-1 కింద 1.98 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు,కాలువ పరిధిలోని గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని రాజన్ బాబు స్పష్టం చేశారు. రాయలసీమను సస్యశ్యామలంగా తీర్చడమే లక్ష్యంగా సృజల స్రవంతి పనులు పరుగులు పెడుతున్నాయని హెచ్.ఎన్.ఎస్.ఎస్ 1,2 సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.రాజన్ బాబు ఆనందంవ్యక్తం చేశారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ పనులలో నాణ్యత లోపించకుండా తగు జాగ్రత్తలు తీసుకొని కాంట్రాక్టర్కు సూచనలు సలహాలు ఇస్తూ పనులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ అమాత్యు లకు మరియు సి .ఇ.గారికి నా కృతజ్ఞతా అభినందనలు తెలియజేస్తున్నాను.

## "ఖేత్ బచావో అభియాన్"




**ఉదయం న్యూస్ చాగలమర్రి**

ఈ రోజు చాగలమర్రి మండలంలోని పెద్దవంగలి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య గారు, ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ గారు మరియు మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ గారి ఆధ్వర్యంలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏ.డి. ఏ చెన్నయ్య గారు మాట్లాడుతూ భూసార పరిరక్షణ మరియు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన బృహత్తర కార్యక్రమమే 'ఖేత్ బచావో అభియాన్'. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, మట్టి ఆరోగ్యాన్ని కాపాడటం దీని ముఖ్య ఉద్దేశ్యం. మట్టి పరీక్షల (రాశీఅశ్రీ ఎముశ్రీష్ట్ర ఝుతీస) ఆధారంగానే అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలి. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి, సేంద్రియ మరియు సహజ వ్యవసాయ పద్ధతులను పాటించాలి. అదే విధంగా ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది రైతులు పంటల అవశేషాలను కాల్చి వేస్తున్నారు. ఫలితంగా నేలలోని సేంద్రీయ కర్బన శాతం తగ్గుతుంది. పంట అవశేషాలను కాల్చివేయకుండా భూమిలోనే కలియదున్నడం వలన నేల ఆరోగ్యం కాపాడటమే కాకుండా అవసరమైన సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి అని తెలిపారు. ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ గారు పంట మార్పిడి మరియు సమగ్ర ఎరువుల యాజమాన్యం వలన నేల ఆరోగ్యం కాపాడటమే కాకుండా పంటకు అవసరమైన సూక్ష్మ పోషకాలు అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో ఏ. ఈ. ఓ మంజుల, గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన పిడి విజయ

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




మండల కేంద్రమైన తుగ్గలిలో గల అంగన్వాడీ కేంద్రాలను కర్నూలు జిల్లా పిడి విజయ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల కేంద్రమైన తుగ్గలిలో గల అంగన్వాడీ కేంద్రాలు 1,2,3,4 లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా బాలింతల ద్వారా పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లులకు ఆమె తెలియజేశారు.చిన్నారులకు,బాలింతలకు సక్రమంగా పోస్టుకు ఆహారాన్ని పంపిణీ చేయాలని ఆమె అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు.పౌష్టికాహారం లోపం లేకుండా పిల్లలను పరిరక్షించుకోవాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శకుంతల,అంబికా, అంగన్వాడీ టీచర్లు రంజాని,జ్యోతి,కాంతమ్మ,జయలక్ష్మి, చిన్నారులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు తప్పనిసరి

మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 12 :**



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిడుగురాళ్ల మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిర్వహించరాదని పిడుగురాళ్ల మండల విద్యాశాఖ అధికారులు ఎండి ఖాసిం, వై శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏ తరగతి వరకు అనుమతి పొందారో ఆ తరగతి వరకే విద్యార్థులను తమ తమ పాఠశాలలో చేర్చుకోవాలని సూచించారు. ఉదాహరణ కు 8వ తరగతి వరకు అనుమతి తీసుకొని పదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు, అది నిబంధనలకు విరుద్ధమని ఆ విధంగా తరగతు నిర్వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగునని పిడుగురాళ్ల మండల విద్యాశాఖాధికారులు ఎండి ఖాసీం మరియు వై. శ్రీనివాసరావు తెలియజేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించే క్రమంలో ప్రభుత్వ నిబంధన మేరకు ఆ పాఠశాల గుర్తింపు ఉన్నదో లేదో, ఏ తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు ఉన్నదో తెలుసుకొని తమ పిల్లలను ఆ పాఠశాలలో చేర్పించాలని ఈ విషయంలో ఏమైనా తేడా ఉంటే మీరే బాధ్యులని వారు అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలలో ఎటువంటి నోటు పుస్తకాలు గానీ పాఠ్యపుస్తకాలు గాని అమ్మ రాదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని వారు అన్నారు.

## జిల్లా కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికిన సాధన విద్యానికేతన్ కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వేదిక అయిన సాధనా విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు శుక్రవారం రోజు విచ్చేసిన జిల్లా కలెక్టర్ సిరి కు,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు సాధన విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ బొకేను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా విద్యాధికారి సుధాకర్ కు మండల విద్యాధికారుల ద్వారా బొకేను అందజేసి పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సాధన పాఠశాల ప్రాంగణాన్ని ఇవ్వడంతో జిల్లా కలెక్టర్ సిరి,జిల్లా విద్యాధికారి సుధాకర్, మండల విద్యాధికారిలు సాధన విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు ప్రవీణ,రమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలోనూ ఎమ్మార్పీ దోపిడీ

**గోకవరం మండలం. ఉదయం న్యూస్**



సుపరిపాలన, పారదర్శకత' అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ హయాంలోనూ సామాన్యుడిపై భారం తగ్గలేదు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం శ్రీనివాస వైన్ షాప్ నుండి మండలంలో వైన్ షాపుల యజమానులు ఎమ్మార్పీ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. 180 మి.లీ కోటర్‌పై బాటిల్‌కు ఉన్న ధర కంటే రూ.10 అదనంగా వసూలు చేస్తూ జేబులు కొడుతున్నారురూ.120 ఎమ్మార్పీ ఉన్న బ్రాండ్‌ను రూ.130కు అమ్ముతున్నారు. బిల్లు అడిగితే ఇవ్వడం లేదు. ప్రశ్నిస్తే 'రేటు అంతే' అని తెగేసి చెబుతున్నారు. రోజుకు వేల కోటర్లు అమ్ముడవుతున్న మండలంలో ఒక్క కోటర్‌పై రూ.10 చొప్పున లెక్కేస్తే నెలకు లక్షల్లో ప్రజాధనం దోపిడీకి గురవుతోంది.ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంఎమ్మార్పీకి మించి ఒక్క రూపాయి తీసుకున్నా లైసెన్స్ రద్దు, జరిమానా విధిస్తామని ఎక్సైజ్ శాఖ చెబుతుంది. కానీ గోకవరం పరిధిలో తనిఖీలు లేవు, దాడులు లేవు. అధికారుల కళ్లు మూసుకుపోవడంతో వైన్ షాపుల యజమానులు రెచ్చిపోతున్నారు.ప్రజాప్రతినిధులు కూడా మౌనం ఇదే అంశంపై స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది. 'ఓట్ల కోసం వస్తారు, సమస్యలు చెబితే పట్టించుకోరు. పేదవాడి జేబు దోపిడీ జరుగుతున్నా కనీసం మాట్లాడరు' అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వానికి చురకమార్పు తెస్తామన్నారు. కానీ గోకవరంలో మాత్రం పాత దోపిడీనే కొనసాగుతోంది. ఎక్సైజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమానికి :

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపుతో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించనున్న "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి .శిరివెళ్ల మండలం నుంచి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు.నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ ఉపాధ్యక్షుడు బసాపురం సలాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.శిరివెళ్ల మండల వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఊపి నాయకులు, కార్యకర్తలను ఆళ్లగడ్డకు సాగనంపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, పార్టీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై నినాదాలు చేస్తూ ఆళ్లగడ్డకు బయలుదేరడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాలలో... వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన.. భారీర్యాలీ... కదం తొక్కిన వైసీపీ శ్రేణులు!

**కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజం... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి డా. వైఎస్సార్ విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్ఠిస్తాం.. శిల్పా రవిరెడ్డి సవాల్ రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని, ప్రజలకు అండగా.. వైసీపీ**




**నంద్యాల .జూన్ 12:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

నంద్యాలలో కూటమి ప్రభుత్వ వైఖరిపై వైఎస్సార్సీపీ పోరుబాట పట్టింది. చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను, రైతులను, యువతను వంచించి రెండేళ్లు పూర్తయిందంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పిలుపు మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట ఈ నిరసన కార్యక్రమం మిన్నంటింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కార్యాలయం నుండి శ్రీనివాస సెంటర్ వరకు వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ మోసాలకు నిరసనగా నాయకులు ఎడ్లబండ్లు ఎక్కి, గాడిదలపై పచ్చ గుడ్డలు కప్పి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, వైసీపీ నంద్యాల, గోస్పాడు మండలాల అధ్యక్షులు బసవేశ్వరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు ప్రహల్లాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నంద్యాల నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్ లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జూన్ 12:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఉన్న బైసాని ట్రేడర్స్ ఎరువులు, యూరియా విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల పంపిణీకి వినియోగిస్తున్న ఏపీ ఎయిమ్స్ 2.0 ఆన్‌లైన్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రైతులకు ఎరువులు ఎలా పంపిణీ చేస్తున్నారనే అంశంపై వివరాలు తెలుసుకొని, అందుబాటులో ఉన్న యూరియా, డీఏపీ తదితర ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్ రికార్డులను తనిఖీ చేశారు. ముఖ్యంగా స్టాక్ నమోదు, పంపిణీ విధానం, రైతుల వివరాల నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా రైతులకు యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీ జరుగుతోందన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి ఆధార్ కార్డుతో డీలర్ వద్దకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. డీలర్ లాగిన్ అయిన అనంతరం రైతు ఆధార్ నంబర్ నమోదు చేయగా, రైతు మొబైల్ ఫోన్‌కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీ నమోదు చేసిన తర్వాత రైతుకు సంబంధించిన భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటలు, అవసరమైన ఎరువుల వివరాలు స్క్రీన్‌పై ప్రదర్శితమవుతాయని వివరించారు.ప్రభుత్వం నిర్ణయించిన పరిమితి మేరకు రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ ఎరువులు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎరువుల కోసం డీలర్ల వద్దకు వెళ్లే ముందు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) ఇంచార్జ్‌ను సంప్రదించి, ఈ-క్రాప్‌లో నమోదైన పంట వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఒకవేళ పంట మార్పిడి జరిగి ఉంటే, సంబంధిత వివరాలను సవరించి నమోదు చేయించుకోవాలని తెలిపారు.అదేవిధంగా ఇతర మండలాలు లేదా ఇతర ప్రాంతాల్లోని డీలర్ల వద్ద ఎరువులు పొందాలనుకునే రైతులు ముందుగానే ఆర్ఎస్కే ఇంచార్జ్ ద్వారా సంబంధిత డీలర్ల పేర్లను తమ ఖాతాలో జోడించుకోవాలని సూచించారు. ఆర్ఎస్కే ఇంచార్జ్ ధృవీకరించి ఆమోదించిన పంట వివరాలు మాత్రమే డీలర్ లాగిన్‌లో కనిపిస్తాయని, వివరాలు ఆమోదం పొందని పక్షంలో రైతుల సమాచారం డీలర్‌కు అందుబాటులో ఉండదని పేర్కొన్నారు.రైతులకు ఎరువుల కొరత లేకుండా తగిన నిల్వలు అందుబాటులో ఉంచాలని, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు, డీలర్లకు సూచించారు. వ్యవసాయ శాఖ జెడి వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన కలెక్టర్,జాయింట్ కలెక్టర్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




మండల కేంద్రమైన తుగ్గలి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,జిల్లా విద్యాధికారి సుధాకర్ లు విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్,వర్క్ బుక్స్, డిక్షనరీలను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.ప్రతి ఏటా గవర్నమెంట్ పాఠశాలల యందు ఉత్తీర్ణత శాతం పెరగాలని ఆమె ఉపాధ్యాయులకు,విద్యార్థులకు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల యందు విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మంచి మార్కులు సాధించారని వారు తెలియజేశారు.ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన అన్ని పథకాలను, వసతులను సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు ప్రవీణ,రమా వెంకటేశ్వర్లు,ప్రధానోపాధ్యాయులు ఆగస్టిన్,ఉపాధ్యాయులు,ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థినికి అండగా నిలిచిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నంద్యాలలోని ఎల్ కె ఆర్ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్న చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామానికి చెందిన శిరీష ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్ష ఫీజు చెల్లించలేకపోయింది. దీంతో కళాశాల యాజమాన్యం హాల్ టికెట్ జారీ చేయడానికి నిరాకరించడంతో తీవ్ర ఆందోళనకు గురైన శిరీష, ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో తన సమస్యను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు తమ సమస్యను వివరించింది.

విద్యార్థిని పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, నీ చదువుకు ఎలాంటి ఆటంకం రాకుండా నేను అండగా ఉంటాను అంటూ ధైర్యం చెప్పారు.

హాల్ టికెట్ కోసం అవసరమైన ఫీజు మొత్తాన్ని అందించడంతో పాటు, కళాశాల యూనిఫాం మరియు ఇతర అవసరాల కోసం కూడా ఆర్థిక సహాయం అందించారు.

ఎమ్మెల్యే అఖిల ప్రియా సహాయంతో పరీక్షలు రాసే అవకాశం లభించిందని శిరీష ఆనందం వ్యక్తం చేస్తూ, తన కష్టసమయంలో అండగా నిలిచిన భూమా అఖిలప్రియ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదని, చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి విద్యార్థికి తమ వంతు సహాయం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతి, యువత భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.



## నంద్యాల జిల్లాలో పలు మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన ముద్దాయిలు అరెస్ట్.....

**నంద్యాల . జూన్ 12 :- ఉదయం న్యూస్ ప్రతినిధి**

నంద్యాల జిల్లా గౌరవ నంద్యాల జిల్లా ఎస్పి శ్రీ సునీల్ షొరాణ్, ఆదేశాల మేరకు నంద్యాల సబ్ సబ్ డివిజన్ అధికారి కుమారి మంద జావళి అల్ఫోన్స్, ఐపీఎస్ వారి పర్యవేక్షణలో నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సి సి ఎస్ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ గమహానంది పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది లు 09.06.2026 వ తేదీ సాయంత్రం సమయంలో మహనందీశ్వర స్వామి దేవస్థానం వెనుకవైపు గెట్ వద్ద పార్క్ చేసి ఉంచిన ఞా21దీదీ2616 అను నంబరు గల పల్సర్ మోటార్ సైకిల్, ఞా21ూూ5710 అను నంబరు హెచ్ఎఫ్ డీలక్స్లు సైకిళ్లను లను మారు తాళలతో స్టార్ట్ చేసి దొంగలించుక పోయిన ముద్దాయిలైన1. పాల్తీ గోపి నాయక్, వయస్సు 19 సం.లు, తండ్రి పేరు వెంకటేష్ నాయక్, బర్మశాల దగ్గర, ఎంఎస్నగర్, నంద్యాల టౌన్, 2. మేనుగా రాజు, వయస్సు 25 సం.లు, తండ్రి పేరు సురేష్, షరీన్ నగర్, కర్నూలు టౌన్, ప్రస్తుత నివాసం ఎన్జీవోఎస్ కాలనీ, నంద్యాల టౌన్.3. దొడ్డగాళ్ల ప్రకాష్, వయస్సు 21 సం.లు, తండ్రి పేరు రమేష్, చిన్న మల్కాపురం గ్రామం, డోన్ మండలం అని, ప్రస్తుత నివాసం యాళ్ళూరు గ్రామం, గోస్పాడు మండలం, నంద్యాల జిల్లా. 4. షేక్ సాబిర్ హుస్సైన్, వయస్సు 19 సం.లు, తండ్రి పేరు ఖాజా మోహిద్దీన్, నాగులకట్ట దగ్గర, దేవనగర్, నంద్యాల టౌన్అను నలుగురిని ఈరోజు అనగా 12.06.2026 వ తేదీ సమయములో నందిపల్లె మెట్ట దగ్గర నంద్యాల - గిద్దలూరుకు వెళ్ళే రోడ్డు లో అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసు లో రెండు మోటార్ సైకిల్ లు, నంద్యాల ××× టౌన్ పరధిలో ఒక కేసు లో ఒక మోటార్ సైకిల్, ఆళ్లగడ్డ టౌన్ పరధిలో ఒక కేసు లో ఒక మోటార్ సైకిల్ మొత్తం నాలుగు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడమైనది. స్వాధీనం చేసుకున్న నాలుగు మోటార్ సైకిల్ ల విలువ సుమారు 2 లక్షల 70 వేల రూపాయలు ఉంటుంది.పైన తెలిపిన నలుగురు ముద్దాయిలు మద్యానికి మరియు చెడు వ్యాసనాలకు అలవాటుపడి తప్పుదారి పట్టి దొంగతనాలకు పాల్పడినారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, నంద్యాల సబ్ డివిజన్ అధికారి కుమారి మంద జావళి అల్ఫోన్స్, ఐపీఎస్ నలుగురు ముద్దాయిలను అరెస్ట్ లో కీలక పాత్ర పోషిశీచిన పోలీస్ ఆఫీసర్ లను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

## వడ్డీ లేని ఋణాల నూతన కార్యక్రము ప్రారంభం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ పట్టణంలోనివసిస్తున్న ఆర్యవైశ్య నిరుపేద చిరువ్యాపారులకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ఈరోజు అవొపా సేవాసదంలో ప్రారంభిం చబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో నివసిస్తున్న ఆర్యవైశ్య పేద చిరు వ్యాపారులకు పదిమందికి ఒక్కొక్కరికి 5000/- రూపాయలు చొప్పున 50,000/-రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి అవొపా సభ్యులు మరియు రుణ గ్రహీతలు హాజరు కావడం జరిగింది.
అధ్యక్షులు టీ సత్యనారాయణ మాట్లాడుతూ పేదవారికి వడ్డీ లేకుండా రుణాలు మంజూరు చేసి వారికి ఆర్థిక చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నూతన కార్యక్రమము ప్రారంభించబడినది అని తెలిపారు.
కావున ఇంకా ఎవరైనా అవసరమైన వారు అవొపా వారిని సంప్రదించిన ఎడల రుణాలు ఇవ్వగలము అని తెలిపినారు.అవొపా రాష్ట్ర కో కన్వినర్ డాక్టర్ కె ప్రభాకర్ రావు, ట్రెజరర్ కె .రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రము గురించి వివరించారు.

## రైతులకు అందుబాటులో కే6 రకం వేరుశనగ... ఏవో సురేష్ బాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల యందు సబ్సిడీతో కూడిన కే6 రకం వేరుశనగ అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.శుక్రవారం రోజున ఆయన మాట్లాడుతూ వేరుశనగ సాగు చేయాలన్న రైతులు తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రాల యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఒక క్వింటం వేరుశనగ ధర 10,200 కాగా,40 శాతం సబ్సిడీ 4080 రూపాయలు పోగా రైతు వాటా క్వింటానికి 6120 రూపాయలు చెప్పున చెల్లించాలని ఆయన తెలియజేశారు. వేరుశనగ కావలసిన రైతులు పొలం పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,ఆధార్ కార్డు లింక్ ఫోన్ నెంబర్ను తీసుకొని వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నాచురల్ ఫామింగ్ ద్వారా మండల కేంద్రమైన తుగ్గలి నందు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ సీడ్ బాల్స్ ను తయారుచేసి వాటిని పొలం యందు వ్యవసాయ అధికారులు వెదజల్లారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఓ రాధాకృష్ణా రెడ్డి,ఆత్మ పిడి,ఏఈఓ లక్ష్మీనారాయణ, విఏఏ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం'

**నినాదంతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు .**

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు మన ప్రియతమ నేత శ్రీ నారా లోకేష్ అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు. ఈ రెండేళ్ల పరిపాలనలో రాష్ట్ర వికాసానికి మరియు మన ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రగతికి, అభివృద్ధి పనులకు నిరంతరం సహకరిస్తున్న లోకేష్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.గడిచిన రెండేళ్ల కాలంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రగతి విప్లవాన్ని ఆవిష్కరించిన మన ప్రభుత్వం.. రాబోయే రోజుల్లో కూడా ఇదే నమ్మకంతో, మరింత వేగంగా సంక్షేమాన్ని, సమగ్రాభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేస్తూ ముందుకు సాగుతుంది. మీరిచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మన ఆళ్లగడ్డను అన్ని రంగాలలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే నా సంకల్పం భూమా అఖిలప్రియ గారు....

## కలసపాడు మండలం, ముద్దిరెడ్డిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవస్థానంలో ఈరోజు శ్రీ పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మాజీ ఎమ్మెల్యే

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల(కలసపాడు )**



ఈ పవిత్ర ఆధ్యాత్మిక వేడుకలో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కె. విజయమ్మ గారు పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరిపై ఆ తల్లి కృపాకటాక్షాలు ఉండాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించడం జరిగింది. గ్రామస్తులు మరియు భక్తుల భక్తిభావం, వారి ఆదరాభిమానాలు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి నాయకులు సాధన కారి రంతు దాదన భూపాల్ రెడ్డి బస్ రెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాశినాయన మండలంలో దేవాలయాల అభివృద్ధికి మంత్రి ఆనం హామీ



**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల( ఎస్ ఏ కాశినాయన)**

కాశినాయన మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని టీడీపీ నేతలు కోరారు. బద్వేల్‌కు విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి తో కలిసి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాశినాయన మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాశినాయన మండలంలోని ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల టీడీపీ నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రోజు తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన గౌ,, ముఖ్యమంత్రి గారికి సాదర వీడ్కోలు

**రేణిగుంట, మే 23**



: ఒక్క రోజు తిరుపతి జిల్లా పర్యటన అనంతరం శుక్రవారం రేణిగుంట విమానాశ్రయం నుండిసాయంత్రం 3.25 గంటలకు తిరుగు పయనమైన గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి గౌ,,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు గౌ,, ఆం.ప్ర రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు, సాదర వీడ్కోలు పలికారు.జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, డి ఐ జీ షిమోజి బాయ్,జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, చంద్రగిరి శ్రీకాళహస్తి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, హ్యాండిక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టె సాయి, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ బానుప్రకాష్ రెడ్డి రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు, తదితర అధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## శ్రీకాళహస్తి క్షేత్ర అభివృద్ధికి అనంత్ అంబానీ భారీ హామీ... మహాశివరాత్రి నాటికి నిధులు, సహకారం.

**శ్రీకాళహస్తి ఉట్టేజిత జూన్ 12.**



ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ ఈరోజు శ్రీకాళహస్తి దేవస్థానాన్ని సందర్శించారు. వారికి ఆలయ బృందంతో కలిసి ఘనస్వాగతం పలికి, రాహుకేతు పూజలు మరియు అమ్మవారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారితో శ్రీకాళహస్తి క్షేత్ర అభివృద్ధిపై, అంతర్జాతీయ కథనాల్లో మన ఆలయ ప్రగతి గురించి వచ్చిన వార్తలపై సుదీర్ఘంగా చర్చించాము. అలాగే, వేల ఏళ్ల చరిత్ర గల గుడిమల్లం పరశురామేశ్వర ఆలయ విశిష్టతను కూడా వారికి వివరించడం జరిగింది.ఆలయాల అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేసిన అనంత్ అంబానీ రాబోయే మహాశివరాత్రి ఉత్సవాల నాటికి శ్రీకాళహస్తి మరియు గుడిమల్లం ఆలయాల అభివృద్ధి పనులకు తన వంతుగా నిధులు, పూర్తి సహకారాన్ని అందిస్తానని మాట ఇవ్వడం ఎంతో సంతోషాన్నిచ్చింది. నియోజకవర్గ ఆధ్యాత్మిక ప్రగతికి తోడుగా నిలుస్తున్న వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు." చారిత్రాత్మక వైభవం దిశగా మన శ్రీకాళహస్తి!

# మానసిక దివ్యాంగురాలిని ఇంటికి చేర్చిన సఖీ బృందం

**సఖీ బృందానికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జూన్ 12 :**



నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ నుండి మతి స్థిమితం లేని మహిళను షెల్టర్ నిమిత్తం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ- సఖి వన్ స్టాప్ సెంటర్ (ఓ ఎస్ సి) కు గురువారం తీసుకురాగా ఓఎస్‌సి ప్రతినిధులు ఆమె ను విచారించగా, తన ఊరు కోటప్పకొండ, యలమంద అని చెప్పడంతో ఆమెను సఖి బృందం అక్కడకి తీసుకొని వెళ్లగా, అక్కడ కాదు అని కాళికా మాత గుడి అనీ ఆమె చెప్పడం జరిగింది అని బృందం సభ్యులు తెలిపారు. అలా చెప్పగా బృందం సభ్యులు అక్కడకి వెళ్లిన తరవాత తను నేను వెళ్ళిపోతాను అనీ, మీరు నాతో రావొద్దు అని ఆమె కోరడం జరిగిందని వారు తెలిపారు. దీంతో ఓ ఎస్ సి సభ్యులు ఆమె వెనకనే వెళ్లగా, మతిస్థిమితం లేని ఆ మహిళ నేరుగా ఓ ఇంట్లో ప్రవేశించడం గమనించి అది ఆమె ఇల్లే అని నిర్ధారించుకొని ఇంట్లోకి వెళ్లడం జరిగింది అని (ఓ ఎస్ సి) సభ్యులు తెలిపారు. ఆమె తల్లిదండ్రులు చిన్నతనం లో చనిపోయారు. అనీ వాళ్ళ నాయనమ్మ తో నే ఉంటుంది అనీ ఆమెకు అప్పగించడం జరిగినది బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఏ. రాజ్యలక్ష్మి, కేస్ వర్కర్ గరికపాటి. నవీన, నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ రైటర్ కడియాల రవికుమార్, సెంటర్ డ్రైవర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.






# మోగిన బడి గంట.

**హోళగుంద, ఉదయం న్యూస్:**


మండల వ్యాప్తంగా శుక్రవారం బడి గంట మోగింది.ప్రధానంగా వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థి,విద్యార్థినీయులు బడి బాట పట్టారు.దీంతో విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ముందుగానే ఉపాధ్యాయులు పాఠశాలలను పరిశుభ్రం చేయించారు.అలాగే ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఆయా పాఠశాలకు పాఠ్యపుస్తకాలు చేరినట్లు ఎంఈఓ - 1 సుధా రాణి,ఎంఈఓ - 2 కబీర్ సబ్ పాత్రికేయులకు తెలిపారు.



## పెద్ద పీర్ల చావడి లోని మటన్ మార్కెట్ ను

ఆకస్మితంగా తనిఖీ లు చేసి నిల్వ ఉంచిన కుళ్ళిన మాంసం పట్టుకున్నందుకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ అన్వేష్ గారికి తిరుపతి ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు
ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న కుళ్ళిన మాంసం ను అమ్ముతున్న మటన్ వ్యాపారులపై వీళ్ళ దగ్గర కుళ్ళిన మాంసాన్ని తీసుకుని వెళ్లి పాయ మటన్ కర్రీ ఇలా అందమైన పేర్లు పెట్టి ప్రజలకు పెడుతున్న హోటల్ యజమానులపై వెంటనే క్రిమినల్ కేసులు పెట్టి ఈ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి కుళ్ళిన మాంసం ను అమ్మే వ్యాపారులారా కుళ్ళిన మాంసాన్నిప్రజలకు పెట్టే హోటల్ యజమానులారా కడుపుకుతినే ఆహారాన్ని కలుషితం చేస్తారా మిమ్మల్ని దేవుడు కూడా క్షమించడు పెద్ద పేర్ల చావడిలోని మటన్ మార్కెట్ వ్యాపారులపై పోలీస్ హెల్త్ ఫుడ్ సేఫ్టీ అధికారంతో నిరంతరం నిఘ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం డి ఎం సి భాస్కర్ తిరుపతి స్థానిక హక్కుల పోరాట సమితి












# ప్రజల నమ్మకాన్ని పొందాం... నిలబెట్టుకుంటాం

**ఎంతో చేశాం... మరింతగా అభివృద్ధి చేస్తాం**

**కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేం**

**మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధం**

**కూటమిది పాజిటివ్ పాలిటిక్స్... గొడ్డలి పార్టీది పాయిజన్ పాలిటిక్స్**

**నాడు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు... నేడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు**

**రాజధానిపై మూడు ముక్కలాట...మావిగనో...? వాటికనో...?**

**ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే కానీ పెత్తందారులు కాదు**

**ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టను... చర్యలుంటాయ్**

**2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి**





తిరుపతి, జూన్ 12: 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా కాకుండా... బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం దామినీడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం పేరుతో చేపట్టిన ఈ సభలో పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో భాగంగా అందిస్తున్న సేవలను సభావేదికగా చెప్పారు. ఇక రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్న కేంద్రం.. చేయూతనందిస్తున్న ప్రధాని మోదీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల కాలంలో డబుల్ ఇంజిన్ సర్కార్ చేసిన ప్రగతిని వివరించడంతోపాటు... రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. ఇక ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా.. ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రధాని మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ఇచ్చిన పిలుపునకు మద్దతు పలికారు. 57 శాతం ఓట్ షేర్ తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 164 సీట్లతో ఎన్డీఏకు అధికారాన్ని అందించారు. 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు. ప్రశ్నించిన ప్రజలను వేధించారు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారు. మేం కుంగిపోకుండా, వెనకడుగు వేయకుండా పనిచేసి ప్రజల కోసం నిలబడ్డాం. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేసాం. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచింది. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారు. ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టాం. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## గత ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలను పోగొట్టుకున్నాం

"2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుంది. విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ ముందుకు వేస్తున్నాం. ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నాం. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉంది. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. ఇచ్చినట్టే పాలన అందిస్తున్నాం. సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించాం. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ.65 వేల కోట్ల పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించాం. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి రూ.20 వేలు ప్రతీ రైతుకూ అందించాం. 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లి?స్తున్నాం. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సీడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. విద్య వైద్య...

ళి20:32, 12/06/2026రి ఖసష్త్రుఝుఎ నాఊతీ చీబఎఎవతీ: ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి ఎన్ మాధవ్ మాట్లాడుతూ ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనలో మరణించిన ఉద్యోగులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఎన్డీఏ కూటమి తరపున ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 12 ఏళ్ళు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రస్తుతం రెండేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచం ఆశ్చర్యపోయేలా పెట్టుబడులు వచ్చాయని, ఇందులో భాగంగా సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ప్రపంచంలో ఏ మల్టీ నేషనల్ కంపెనీ కూడా తన స్వదేశంలో తప్ప మిగిలిన ఏ దేశాల్లోనూ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేదని ఇందుకు భిన్నంగా విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. ప్రపంచంలో స్టీల్ ప్లాంట్లలో మొదటి రెండు స్థానాల్లో గల ఆర్సినల్, నిబ్బాన్ స్టీల్ జాయింట్ వెంచర్ తో సుమారు లక్ష కోట్లు పెట్టుబడితో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల స్టీల్ ప్లాంట్ త్వరలో రానున్నదని తెలిపారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉంటూ సుమారు 2 లక్షల కోట్ల రూపాయలతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో రెన్యువల్ ఎనర్జీ క్యాపిటల్ గా నిలవనున్నదన్నారు. దీని ద్వారా క్రూడ్ ఆయిల్ పై ఆధారపడి పరిస్థితి మారుతుంది అన్నారు. దేశ రక్షణ రంగంలో భాగంగా ఫైటర్ జెట్ నిర్మాణ సంస్థను రాయలసీమకు తీసుకురావడం జరిగిందన్నారు. ఇటీవల నిర్వహించిన నీతి ఆయోగ్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన్ననలు పొందారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు భుజం, భుజం కలిపి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేశారన్నారు. గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఆపదలో ఉన్న సమయంలో ప్రధానమంత్రి వాజ్ పాయి, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నామని, క్యాపిటల్ ఇన్ఫ్యూషన్, ఈక్విటీ ఇన్ఫ్యూషన్ చేశారని, రివైవల్ ప్యాకేజ్ ఇచ్చారని తెలిపారు. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మరణించిన కాంట్రాక్టు ఉద్యోగి కుటుంబ సభ్యులకు పెర్మనెంట్ ఉద్యోగం అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు అనేక ఆకాంక్షలతో 94 శాతం సీట్లను కూటమికి కట్టబెట్టారని అందుకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రానికి సంపద సృష్టిలో, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. సూపర్ సిక్స్, ప్రతి ఇంటికి నీటి కొళాయి, ఎల్ఈడీ లైట్లు మరుగుదొడ్లు, గ్యాస్, తదితర అంశాలతో ప్రధాని మరియు ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిగడపకు చేరుకుంటున్నారన్నారు. సబ్ కా సాత్ - సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ - సబ్ కా ప్రయాస్ అన్నది ప్రధానమంత్రి నినాదమని, అందుకు అనుగుణంగా కలిసికట్టుగా అభివృద్ధిలో భాగస్వామ్యులం అవుదామని పిలుపునిచ్చారు.





ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం




### పెది చరణ్ కెరీర్‌లో మరో

# మైలురాయి

హైదరాబాద్ -- 11-06-2026

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన భారీ క్రీడా నేపథ్య చిత్రం 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. 'ఉప్పెన' చిత్రంతో గుర్తింపు పొందిన దర్శకుడు బుచ్చి బాబు సానా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ భావోద్వేగ క్రీడా యాక్షన్ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. విడుదలకు ముందే ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా, ప్రత్యేక ప్రదర్శనల నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. తొలి ప్రదర్శన నుంచే సానుకూల స్పందన రావడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి ప్రారంభ వసూళ్లు నమోదు చేసింది. అదే జోరును కొనసాగిస్తూ తొలి వారాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. వసూళ్ల పరంగా 'పెద్ది' కొత్త రికార్డులను నమోదు చేస్తోంది. తొలి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా రూ.345 కోట్ల స్థూల వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. రామ్ చరణ్ ఒంటరి కథానాయకుడిగా నటించిన చిత్రాల్లో ఇదే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.400 కోట్ల మార్కు దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు లభిస్తున్నాయి.




### సూర్య 50కు అనిల్ రావిపూడి ఇండస్ట్రీలో జోరుగా

# ప్రచారం

హైదరాబాద్ -- 11-06-2026

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు. ఇటీవల విడుదలైన 'కరుప్పు' చిత్రం ఘన విజయం సాధించడంతో ఆయన తదుపరి ప్రాజెక్టులపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రీకరణను పూర్తి చేసిన సూర్య, ఈ చిత్రాన్ని ఆగస్టు 14న ప్రేక్ష కుల ముందుకు తీసుకురావడానికి సన్నా హాలు చేస్తున్నారు. ఈ సినిమా విడుదల అనం తరం సూర్య తన 47వ చిత్రాన్ని దర్శకు డు జీతూ మాధవన్‌తో ప్రారంభించ నున్నట్లు సమాచారం. అలాగే ప్రముఖ దర్శకులు పా రంజిత్, టి.జె. జ్ఞానవేల్‌లతో కూడా ఆయన సినిమాలు చేయనున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ప్రస్తుతం సూర్య సినీ ప్రయాణంలో అత్యంత ప్రతిష్టాత్మ కమైన 50వ చిత్రానికి సంబంధించిన వార్తలు ఎక్కువగా వినిపి స్తున్నాయి. సినీ వర్గాల సమాచారం ప్రకా రం, ఈ మైలురాయి చిత్రాన్ని ప్రముఖ తెలుగు దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించే అవకా శాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అనిల్ రావిపూడి చెప్పిన ఒక వినూత్నమైన వాణిజ్య కథాంశం సూర్యకు ఎంతో నచ్చిందని, అందు కేతన 50వ చిత్రాన్ని ఆయన చేతుల్లో పెట్టా లని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రేజీ కల యికకు సంబంధించిన చర్చలు కూడా చివరి దశకు చేరుకున్నాయని సినీ వర్గాలు చెబుతు న్నాయి. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.





### హిట్లు వస్తున్నా స్టార్‌డమ్ దూరం శాన్వి

# మేఘన కథ ఇదే

హైదరాబాద్ -- 11-06-2026

తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రతిభ ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కని నటీమణుల్లో శాన్వి మేఘన ఒకరు. వరుస విజయవంతమైన చిత్రాల్లో నటించినప్పటికీ ఆమెకు రావాల్సిన స్థాయిలో స్టార్‌డమ్ ఇంకా రాలేదనే అభిప్రాయం సినీ వర్గాల్లో వినిపిస్తోంది. హైదరాబాద్‌లో జన్మించిన శాన్వి మేఘన 2019లో విడుదలైన 'సైరా నరసింహారెడ్డి' చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. అనంతరం 'పిట్ట కథలు', 'బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్', 'పుష్పక విమానం', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా 'పుష్పక విమానం' చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. తెలుగుతో పాటు తమిళ చిత్ర పరిశ్రమలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకున్న శాన్వి, అక్కడ 'కుటుంబస్థాన్' చిత్రంతో విజయాన్ని అందుకున్నారు. ఇటీవల 'టుక్ టుక్' చిత్రంతో మరోసారి ప్రేక్షకులను పలకరించారు. ఆమె నటించిన పలు చిత్రాలు విజయవంతమైనప్పటికీ, వ్యక్తిగతంగా ఆమెకు పెద్ద స్థాయి గుర్తింపు మాత్రం ఇంకా దక్కలేదు. నటిగా మంచి ప్రతిభ కనబరుస్తున్నప్పటికీ, అగ్ర కథానాయికల సరసన నిలిచే అవకాశాలు ఇంకా రావాల్సి ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సినిమా పరిశ్రమలో విజయవంతమైన చిత్రాల్లో నటించడం మాత్రమే కాకుండా, ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని సంపాదించుకోవడం కూడా ఎంతో ముఖ్యమని చెబుతుంటారు. శాన్వి మేఘన విషయంలో అదే అంశం కొంత వెనుకబడినట్లు కనిపిస్తోంది. అయితే నటనపై ఆమెకున్న అంకితభావం, పాత్రల ఎంపికలో చూపు తున్న వైవిధ్యం చూస్తుంటే భవిష్యత్తులో మరిన్ని పెద్ద అవకాశాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చే అవకాశం ఉందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పలు కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉన్న శాన్వి మేఘన, నటనతో పాటు గ్లామర్‌కు ప్రాధాన్యం ఉన్న విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ తన సినీ ప్రయా ణాన్ని కొనసాగిస్తున్నారు.

### ది ప్యారడైజ్ పై కొత్త ప్రచారం రెండు భాగాలుగా

# రానుందా

హైదరాబాద్ -- 11-06-2026

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ది ప్యారడైజ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన నాటి నుంచే సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాపై తాజాగా పలు ఆసక్తికర ప్రచారాలు సినీ వర్గాల్లో వినిపి స్తున్నాయి.సాధారణంగా నాని చిత్రాలు వేగంగా పూర్తవుతుంటాయి. అయితే 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపి స్తోంది. అనుకున్న సమయానికి చిత్రీక రణ పూర్తికాకపోవడంతో అభిమానులు ఆశ్చ ర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ మైనప్పటి నుంచి నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తో పాటు ప్రధాన తారాగణం అంతా పూర్తిగా ఈ సినిమాపైనే దృష్టి సారించినప్పటికీ చిత్రీక రణ ఇంకా కొనసాగుతుండటం చర్చకు దారి తీసింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమా చారం ప్రకారం, గత కొన్ని నెలలుగా నిరంత రాయం గా చిత్రీకరణ జరుగుతున్నప్పటికీ ఇంకా ముఖ్యమైన సంభాషణల భాగాలు, భారీ యా క్షన్ సన్నివేశాల చిత్రీకరణ మిగిలి ఉన్నట్లు తెలు స్తోంది.



### వరలక్ష్మి కంప్లైంట్ వివాదమే

# కారణమా

హైదరాబాద్ -- 11-06-2026

నటి వరలక్ష్మి శరత్‌కుమార్, దర్శకుడు సంజీవ్ మేగోటి మధ్య నెలకొన్న వివాదం ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విడుదలకు సిద్ధంగా ఉన్న 'పోలీస్ కంప్లైంట్' చిత్రం చుట్టూ ప్రారంభమైన ఈ వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. సినిమా విడుదలకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో దర్శకుడు సంజీవ్ మేగోటి చేసిన వ్యాఖ్యలు వివాదానికి కారణమయ్యాయి. అనంతరం వరలక్ష్మి శరత్‌కుమార్ తన సామాజిక మా ధ్యమ ఖాతాలో చేసిన ఒక పోస్ట్ మరింత ఆసక్తిని రేకెత్తించింది. "మొరిగే కుక్కలు కరవ వు.. కరిచే కుక్కలు మొరగవు.. నేను మొం'గను.. కరుస్తాను" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఈ పోస్ట్ ఎవ రిని ఉద్దేశించి చేశారనే విషయంపై ఎలాంటి అధికారిక స్పష్టత లేకపోయినా, దర్శకుడి వ్యాఖ్యలకు ప్రతిస్పందనగానే ఈ సందేశం పెట్టినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. జూన్ 12న విడుదల కానున్న 'పోలీస్ కంప్లైంట్' చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటించారు. భయానక యాక్షన్ కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రంపై చిత్రబృందం భారీ ఆశలు పెట్టుకుంది. అయితే ప్రచార కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ, సినిమా రెండో భాగానికి సంబంధించిన డబ్బింగ్ పూర్తి చేయడానికి వరలక్ష్మి మూడు నెలల సమయం తీసుకున్నారని ఆరోపించారు.





### అల్లు అర్జున్ ఎదుగుదల అద్భుతం వడ్డే నవీన్

# ప్రశంసలు

హైదరాబాద్ -- 11-06-2026

తెలుగు సినీ పరిశ్రమలో కుటుంబ కథా చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైన నటుడు వడ్డే నవీన్ మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ప్రస్తుతం ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీశాయి.ఈ చిత్రం కోసం ఎంతో ఉత్సాహంగా పనిచేశానని వడ్డే నవీన్ తెలిపారు. తన సినీ జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైన భావన కలుగుతోందని, ప్రేక్షకులు మరోసారి ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. చిత్రీకరణ సమయంలో ఎంత ఉత్సాహంతో పనిచేశానో, ఇప్పుడు ప్రచార కార్యక్రమాల్లో కూడా అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తున్నానని చెప్పారు.ప్రస్తుతం తెలుగు సినిమా స్థాయి, దేశవ్యాప్త గుర్తింపు గురించి మాట్లాడుతూ అల్లు అర్జున్ ఎదుగుదలను ప్రత్యేకంగా ప్రశంసించారు. గత పదేళ్లలో అల్లు అర్జున్ సాధించిన విజయాలు నిజంగా అద్భుతమని, తెలుగు సినిమాను దేశవ్యాప్తంగా తీసుకెళ్లిన ప్రముఖ కథానాయకుల్లో ఆయన కూడా ఒకరని పేర్కొన్నారు.తెలుగు సినిమా దేశవ్యాప్త స్థాయికి చేరుకోవడంపై మాట్లాడిన వడ్డే నవీన్, 'బాహుబలి' మరియు 'పుష్ప' చిత్రాల విజయాలను పోల్చారు. 'బాహుబలి' విజయం కొంతవరకు ముందే ఊహించవచ్చని, ఎందుకంటే ఆ చిత్రంలోని కథ, నిర్మాణ విలువలు, దృశ్య వైభవం అత్యంత భారీ స్థాయిలో ఉన్నాయని అన్నారు. అలాంటి చిత్రం దేశవ్యాప్తంగా ప్రభావం చూపడం సహజమేనని వ్యాఖ్యానించారు. అయితే 'పుష్ప' విజయం మాత్రం పూర్తిగా భిన్నమైందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో ఆ చిత్రం సాధించిన ఆదరణ ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు.




### సింగ్ గీతంపై చిరంజీవి ఎమోషనల్ పోస్ట్

# ప్రశంసల వర్షం

హైదరాబాద్ -- 11-06-2026

ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో తెరకెక్కిన 'సింగ్ గీతం' చిత్రం విడుదలకు సిద్ధమవుతున్న వేళ మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన ఈ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియ జేస్తూ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు.సింగీతం శ్రీనివాసరావు దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించడమే కాకుండా, అనేక మంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గ దర్శకుడిగా నిలిచారని చిరంజీవి కొనియాడారు. అలాంటి గొప్ప దర్శకుడి నుంచి వస్తున్న 'సింగ్ గీతం' భారతీయ చిత్రసీమలో మరో మైలురాయిగా నిలవాలని, బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి సీనియర్ దర్శకులను గౌరవిస్తూ, వారి అను భవాన్ని కొత్త తరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాత నాగ్ అశ్విన్‌ను చిరంజీవి ప్రత్యేకంగా అభినం దించారు. ఒకవైపు సింగీతం శ్రీనివాసరావు వంటి దిగ్గజ దర్శకుడు, మరోవైపు నేటి తరం ఆలోచనలను ప్రతిబింబించే నాగ్ అశ్విన్ కలిసి పనిచేయడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అలాగే తనకు ఎంతో ఇష్టమైన సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందించడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచిందని తెలిపారు. సంగీతం కూడా చిత్ర విజయానికి కీలక బలంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్మాత నాగ్ అశ్విన్‌తో పాటు నిర్మాణ సంస్థల బృందానికి, చిత్రంలో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులందరికీ చిరంజీవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై సినీ అభిమానుల్లో మంచి ఆసక్తి నెలకొంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.